# అంతర్యామి

తెలుగు సేత :
డా. సి.వి. కొండయ్య
అమరకథాశిల్పి
శరత్‌బాబు చివరి రచన



## శరత్‌బాబు

**అతని పేరు భీమచంద్రుడు. కుడి చేత్తో ఎడమ చేతిపై చప్పుడు చేస్తూ ఆత్మస్తుతి చేసుకుంటూ తన పదహారేళ్ళ వయసు గల భార్యతో ఇలా అంటాడు- "ఎదుటిమనిషిని ఒక్క క్షణం చూస్తే చాలు, అతనేమిటో నేను చెప్పగలను".**

అతని భార్య వినోదినికి కోపం వచ్చింది. "ఆ నీ అహంకారమే నిన్ను సర్వ నాశనం చేస్తోంది. నమ్మినవాడిని మోసం చేయటం ఈ లోకంలో చాలా సులభం! ఆ విద్య ఒక్కటే నీకు తెలుసు" అన్నది వినోదిని.

భీమచంద్రుడు భార్య మాటను తేలిగ్గా తీసిపారవేస్తూ అన్నాడు- "తప్పు, తప్పు! ఇది నీ భయంకరమైన తప్పు. బయటికి నేను మూర్ఖుడిలా కనిపిస్తానేమో కాని, అలాంటి వాడిని కాను. నేను ఒక్కసారి ఎవరిని చూసినా, వాడి గుట్టు ఇట్టే చెప్పేసే శక్తి నాకుంది. వాడి రహస్యాలన్నీ నాకు తెలిసిపోతాయి. ఇది నీవు బాగా గుర్తుంచుకో!"

"తెలుసు" అన్న వినోదిని ఒక్క క్షణం మౌనంగా ఉండి, మళ్ళీ ఇలా ఉదాసీనంగా అంది - "నీవు చెప్పేది కూడా ఒకందుకు సరైనదే అనిపిస్తుంది. నా పని ఊకొట్టడమేగా! నీవు నా భర్తవు. నా కష్టసుఖాలు నీవే భరించాలి కదా! మంచీ, చెడు ఆలోచించే చేస్తావు. అది సరేగానీ, నీ సవతి తల్లి నిన్ను మోసం చేయకపోతే చూడు! నన్ను అప్పుడు "కుక్కా" అని పిలువు!"

ఒక్క క్షణం భార్యను చూశాడు భీమచంద్రుడు- వెంటనే ఇలా అన్నాడు- "సరే! మా అమ్మ ఏమి కోరుకుంటుందో, ఇప్పుడే తేలుస్తాను. ఇప్పుడే తేల్చుకొచ్చి నీతో చెప్పకపోతే, నా పేరు భీమచంద్రుడే కాదు!" అంటూ భీమ బయటికి వెళ్ళిపోయాడు.

❊ ❊ ❊

భీముని తండ్రి శివదాసు సంపన్నుడు. తన మొదటి భార్య వియోగాన్ని తట్టుకోలేకపోయాడు. ఆ నెలాఖరుకే ఓ బీదయింటి పిన్న

వయస్కురాలైన కన్య సుఖదాతో శివదాసు వివాహం జరిగిపోయింది. సుఖదాను, ఆవిడ తల్లిని శివదాసు తనింటికి తీసుకువచ్చాడు. భీముడు తండ్రి మాట వినిపించుకునే రకం కాదు. ఇది తెలిసిన మామ శివదాసు ఇంటికి ప్రయాణం కట్టాడు. భీముడిని తన వెంట తీసు కెళ్ళాడు. భీముడిని మనిషిగా తీర్చిదిద్దాడు. వివాహం చేసి ఏదో ఒక పనికి పురమా యించాడు.

చాలాకాలం దాటిపోయింది. మూడు సం.ల క్రితం భీమచంద్రుడు వినోదినిని వెంట తీసుకుని ఇంటికి తిరిగివచ్చాడు. కానీ ఈసారి కూడా తండ్రితో కలిసి ఆ ఇంట్లో ఉండటం వీలుకాలేదు. వినోదిని, సుఖదా, సుఖదా తల్లి, భీమ చంద్రుడి ముగ్గురి పిల్లలు కలిసి ఉండలేకపోతున్నారు. అందువల్ల వృద్ధుడైన శివదాసు భీముడితో వేరే ఉండమని స్పష్టంగా చెప్పేశాడు. భీముడు వేరే కిరాయి ఇంట్లో ఉంటున్నాడు. వచ్చే ఆదాయం తక్కువ. ఎలాగో రోజులు గడిచిపోతున్నాయి.

కొన్ని నెలలైంది. శివదాసు దీర్ఘవ్యాధితో బాధపడుతున్నాడు. బ్రతుకుతాడన్న ఆశ ఎవ రికీ లేదు. భీముడు తన సొంత పనులన్నీ మానేసి రాత్రిం-బవళ్ళు తండ్రి సేవలో మునిగిపోయాడు. ఉదయం ఒక్క గంట మాత్రం తన ఇంటికి కేటాయించేవాడు. ఏమి కావాలో అన్ని సమకూర్చి వచ్చేవాడు. భీముడికి తెలియకుండా శివదాసు ఒక వీలునామా వ్రాయించాడని ఊర్లో గుసగుసలు ప్రారంభ మయ్యాయి. అందులో భీముని వాటాకు ఏమీ లేదని తెలిసింది. ఇది వినే వినోదిని భర్తను హెచ్చరించింది. అందుకే భీముడు చేయిమీద చేయి వేసుకుని దర్పంగా ఇలా అన్నాడు- "నీవన్నట్టు ఆ పనే దొంగతనంగా వారు చేసి వుంటే నేను, నా సవతి తల్లి మొఖం చూడను. నా సంగతి ఆమెకు బాగా తెలుసు" అన్నాడు.

❊ ❊ ❊

భీముడు తండ్రి శివదాసు ఇంటికి చేరుకు న్నాడు. ఆ గది, ఈ గది తిరుగుతూ వంట గది లోకొచ్చి నిల్చున్నాడు. మృత్యువుతో పోరాడు తున్న భర్త కోసం పథ్యాన్ని తయారు చేస్తోంది సుఖద.

"అమ్మా! ఓ మాట!" అన్నాడు భీముడు.

అలసిపోయిన కళ్ళతో భీముడిని చూసింది సుఖద. సవతి తల్లిని కోపంగా చూస్తూ అన్నాడు- "నాన్నగారు వీలునామాలాంటి దేదైనా రాయించారా?"

దీర్ఘశ్వాస తీసుకుంటూ, "ఛీ...ఛీ..." అను కుంటూ ఇలా అంది సుఖద-

"ఆయనేం చేశారో నాకెలా తెలుస్తుంది బాబూ! నేను పుట్టెడు దుఃఖంలో మునిగి ఉన్నాను. నా బాధ ఒక్క భగవంతుడికే తెలుసు".

ఇది విని భీముడు కొంత మెత్తబడి ఇలా అన్నాడు-

"నీకిష్టమైన పద్ధతిలోనే వీలునామా వ్రాయబడిందని విన్నాను. అందులో నా వూసే లేదట!"

తల మీద చెరుగు ముఖం మీదకు లాక్కుంటూ, గద్గద కంఠంతో సుఖద ఇలా అంది- "లోకులు కాకులు. నేను సవతి తల్లిని కదా! అంటారు. వారిదేం పోయింది. ఆయనింకా బ్రతికే ఉన్నారు కదా! అడిగి తెలుసుకోవచ్చును కదా!?" అన్నది.

ఆ మాటతో భీముడి అంతర్యంలోని కల్మషమంతా తుడిచిపెట్టుకు పోయింది. సవతి తల్లి గద్గద కంఠం విని భీముడికి అని పించింది- "అదంతా అబద్ధమని". తను కూడా బాధపడినట్టుగా అన్నాడు- "నేను నమ్మ లేదమ్మా! నమ్మలేదు. దీన్ని గురించి నేనెవరినీ అడుగదల్చుకోలేదు. విన్నదంతా అబద్ధమనిపి స్తోంది" అంటూ భీమచంద్రుడు బయటికెళ్ళి పోయాడు.

తండ్రి గదిలోకెళ్ళి ఆయన మంచం మీద కూర్చొని, మృత్యుశయ్యమీద పవళించిన తండ్రిని శ్రద్ధ, మమతతో చూశాడు. ఆయన నాడి చూశాడు. కాళ్ళూ, చేతుల్ని రుద్దాడు. వేడి పాలను తాగించాడు. అలా చేస్తున్నప్పుడు



## అమితాబచ్చన్ దినచర్య

అరవైయేళ్ల అమితాబచ్చన్ ఇప్పటికీ ఉత్సాహంగా కనిపిస్తూ ఇరవైయేళ్ళ కుర్రాళ్ళకి ఆశ్చర్యం గొలిపిస్తున్న విషయం తెలిసిందే! అందుకు కారణం క్రమపద్ధతిలో ఉండే ఆయన దినచర్యేనని ఆయన సన్నిహితులు చెబుతున్నారు. ఇప్పుడాయన 'నాచ్' షూటింగ్‌తో బిజీగా ఉన్నారు. అయినా ఆయన దినచర్య క్రమమెలా ఉందో చూడండి!

ఉదయం 5.30కి నిద్రలేచి గంట పాటు తన బంగ్లాకి సమీపంలో వున్న మెరిట్ హోటల్ వరకూ జాగింగ్. 6.30కి జిమ్‌లో ఉంటారు. 7.30కి యోగా. 8.10కి ఇంట్లో వున్న గత సినిమాల పోస్టర్లను ఓసారి పరిశీలిస్తూ రిలాక్సవుతారు. స్నానపానాదులు కానిచ్చి మధ్యాహ్నం 1.30 వరకూ పత్రికలతో కాలక్షేపం.

2.30కి ఆయన ఆఫీసులో రాంగోపాల్ వర్మ 'నాచ్' సినిమాకి సంబంధించిన చర్చలు. 3.00గంటలకి లంచ్. తరువాత 'నాచ్' షూటింగ్. సాయంత్రం వచ్చి కొంతసేపు రిలాక్సయి వెంటనే స్నేహితులను కలవడానికో, ఏదైనా కార్యక్రమానికో వెళ్తారు. రాత్రి 10 గంటలకు నిద్ర.

ంతో నిండిపోయి దీర్ఘ
యూడు సం.ల క్రితం వెళ్ళి
పెట్టుకోమన్నపుడు భీముడికి
ద చాలా కోపమొచ్చింది. అందుకు
త్తాపపడుతూ తనను క్షమించమని
భముడు తండ్రిని మనసులోనే అర్థించాడు. తల తిప్పుకుని కన్నీరు తుడుచుకున్నాడు. అక్కడ కూడా భీముడు ఎక్కువసేపు కూర్చోలేక పోయాడు. తనకు తెలిసిన విషయం వినోదినితో చెప్పకుండా ఎలా?

ఇంటివైపు వేగంగా నడుచుకుంటూ వెళ్ళిపోయాడు. అప్పుడు వినోదిని వంట గదిలో ఉండి అన్నం వండుతోంది. భీముడు వాకిలి దగ్గర నుండే కేకేశాడు– "ఏమిటోయ్! మాట!"

తలపైకెత్తి వినోదిని అంది – "ఏమైంది?"

భీముడు నవ్వుతూ అన్నాడు– "అంతా అబద్ధం, అబద్ధం, అబద్ధం!"

"ఏమిటా అబద్ధం?"

"నీవు విన్న వీలునామా కథ! అలా జరిగి ఉండదని నేను నీతో అన్నాను. పగలంతా నేను కూడా ఆ ఇంట్లోనే ఉంటున్నాను కదా! నన్నెవరు మోసం చేయగలరు? నాకు తెలియని విషయం. ఇరుగుపొరుగు వారికి ఎలా తెలిసిపోయిందంటావూ?"

వినోదినికి భర్త మాటల మీద విశ్వాసం కలుగలేదు.

"నీవెళ్లి ఏం తెలుసుకు వచ్చావో, అది చెప్పు ముందు!" అంది.

గర్వంగా ముఖం పెట్టి భీముడన్నాడిలా–

"అంతా అబద్ధం! అదే నేను తెలుసుకుని వచ్చింది. నన్ను మోసగిస్తే, అది నాకు తెలియకుండా జరగటమా! అసంభవం!"

వినోదిని భర్త వైపు మౌనంగా చూసింది. మళ్ళీ భీముడిలా అన్నాడు – "పోతూనే అడిగాను– "అమ్మా! మాట!" ఆమె తలెత్తి నావైపు చూసింది. నేను పరీక్షగా ఆమె కళ్ళలో కళ్ళు పెట్టి చూశాను. అది నాకు ఈశ్వరుడు ప్రసాదించిన శక్తి! అలా చూశానంటే చాలు! ఆ చూపులోని భావం తాలూకు ప్రతి అక్షరమూ నేను చదివేయగలను. చదివాను కూడా!" అన్నాడు భీమ.

"మంచి పనే చేశారు! నిజంగానే మీరేదో తెలుసుకుని వచ్చారని భ్రాంతిలో పడ్డాను" అంది వినోదిని.

భీముడికి చాలా కోపమొచ్చింది.

"మరి నిజమేమిటో నీవు చెప్పు తల్లీ! వీలునామా వ్రాయటం జరిగిపోయిందంటున్నావు. ఆ విషయం నాకు తెలియదు. అమ్మకు తెలియదు. ఇంట్లో కూర్చున్న నీకు ఆ విషయం తెలిసిపోయింది! అవునా?"

వినోదిని తర్కించలేదు. భర్త ఏమిటో ఆవిడకు తెలుసు. సవతి తల్లి ఏమిటో కూడా తనకు తెలుసు. నిట్టూర్పు విడుస్తూ వినోదని మృదువుగా ఇలా అంది– "మంచే జరిగింది. వెళ్ళి స్నానం చేసి రండి! భోజనం సిద్ధంగా ఉంది".

భార్యకు తన మాట మీద విశ్వాసం కుదరలేదని భీమచంద్రునికి అర్థమైపోయింది. బాధపడుతూ అన్నాడు– "నా మాటంటే నీకు నమ్మకం లేదు. పరాయి మాటల్ని నమ్ముతున్నావు. ముందు, ముందు నీకే తెలుస్తుంది. నేనిక్కడ భోంచేయను. నేను వెళ్ళిపోవాలి" అంటూ భీమచంద్రుడు ఎలా వచ్చాడో అలాగే వెళ్ళిపోయాడు.

❄ ❄ ❄

తండ్రి కర్మకాండ ఆడంబరంగానే జరిపించాడు. విధవరాలైన సుఖద తన ఇనప్పెట్టెలో ఏమీ లేదని చెప్పింది. భీమచంద్రుడు కుటుంబంలో జ్యేష్ఠుడవటం వల్ల కుటుంబ బాధ్యతంతా తన తలమీద పడింది. భార్య నగలు తాకట్టు పెట్టి పత్తి వ్యాపారి దగ్గర రెండు వేలు అప్పు తీసుకొచ్చాడు.

శ్రాద్ధకర్మ పూర్తి కాగానే రిజిష్టరు చేయబడిన వీలునామా బయటికి తీశారు. అందరి ముందు ప్లీడరు చదివి వినిపించారు. అందులో రెండవ భార్య కుమారులైన ముగ్గురికి తన యావదాస్తిని మూడు సమాన భాగాలుగా చేసి పంచి ఇవ్వమని వ్రాసుంది. భీమచంద్రునికి ఓ చిల్లిగవ్వ కూడా చెందినట్టు వ్రాయలేదు. నిరాశతో భీముడు తల వంచుకుని కూర్చున్నాడు. ❄



## కోళ్ళ వర్షం

ఒక్కొక్కసారి వర్షంలో చేపలు పడతాయని పెద్దలు చెబుతూ ఉంటారు. కొన్ని సందర్భాలల్లో రైళ్ళు తిరగబడి సరుకులు చెల్లాచెదరవుతాయి. ఇటీవల పెట్రోలు డీసెల్ నదీ ప్రవాహంలా కొట్టుకొని వస్తే ప్రజలు తృప్తిగా డబ్బాలలోకి తోడుకుని పోవడం జరిగింది.

ఇటీవల ఇంగ్లాండ్‌లో అలాంటిదే విశేషం జరిగింది. వెయ్యి కోడి పెట్టలతో లారీ ఒకటి పోతోంది. అది మరో నాలుగు బళ్ళతో ఢీకొని చతికిలబడింది. అంతతో కథ ఆగిపోలేదు. అందులోని వెయ్యి కోళ్ళు తప్పించుకున్నాయి. రోడ్డున పడ్డా ఎగరలేవు కదా, ఎక్కడికిపోతాయి!

ఆ చుట్టుపక్కల ప్రజలందరూ చేరారు. కాస్సేపట్లో ఒక్క కోడిపెట్ట రోడ్డు మీద కనిపించలేదు. **– జమ్మి కోనేటిరావు**

## ఈ కథకు ముగింపు సూచించండి

**ఇది శరత్‌బాబు అసంపూర్తి కథ! శరత్‌బాబు బ్రతికి ఉంటే ఈ కథను ఎలా పూరించేవాడు? పాఠకులు వూహించి, సంక్షిప్తంగా పూరించి 'ప్రియదత్త'కు పంపించవలసినదిగా పాఠకులను కోరుతున్నాము. ఎంపిక చేసిన వాటిని ప్రచురించి, ఆయా రచయిత(త్రు)లకు తగిన పారితోషికం అందివ్వగలము. పాఠకులు తమ సరైన చిరునామాతో పాటు పాస్‌పోర్ట్ సైజు ఫోటోను కూడా జత చేయండి.**

**నెలాఖరులోగా మీ రచనల్ని మాకు పంపండి. స్వీకరించని వాటిని త్రిప్పి పంపటం వీలుకాదు కాబట్టి ఓ జెరాక్స్ కాపీని మీ దగ్గర ఉంచుకోండి. – సంపాదకుడు**